# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 21 అక్టోబర్ 2024,
పేజీలు 05


రైతులను మోసం చేస్తే

## పుట్టగతులు ఉండవు

**తలమడుగు అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్:**

రైతులను అష్ట కష్టాలు పెట్టడమే లక్ష్యంగా వారికి వచ్చే లాభాలను వారికి రాకుండా చేసి తోడుగా ఉండాల్సిన ప్రభుత్వం వెన్నుపోటు పొడవడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధును రైతు భరోసాగా పెట్టి రైతులకు వచ్చే రైతు భరోసా వర్షాకాలం రావలసిన డబ్బులు ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తుందని మేము మళ్లీ వేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలమడుగు మండల కేంద్రంలోని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ధర్నాను చేపట్టడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ మేము గెలిస్తే రైతు భరోసా కు రూ. 15,000 ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎగ్గొట్టడం అంటే రైతులను మోసం చేయడం కిందే లెక్క వస్తుందని రైతులకు ఎలాగో మద్దతు ధర పెట్టడం లేదు వారికి సహాయపడే ఇలాంటి పథకాలను రాకుండా చేయడం సరికాదని కచ్చితంగా రైతు భరోసా ప్రభుత్వం త్వరలో వేయాల్సిందే అని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, అబ్దుల్లా, అభిరామ్ రెడ్డి, సునీత రెడ్డి, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి, ఆనంద్, రాజేశ్వర్, గజానంద్, గంగన్న, రవి, మహేష్, రవికాంత్, పల్లవి, రాంబాయి, దేవ్ రావు, మాధవరావు, నవీన్ రెడ్డి, ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు రైతుల తదితరులు ఉన్నారు.



సమస్యలను దశలవారీగా

## పరిష్కారానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఇంద్రవెల్లి,20అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని డొంగర్ గావ్ గ్రామంలో పర్యటించారు. ముందుగా ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం డోలు , తుడుం వాయిస్తూ స్వాగతం పలికారు. ఈ మేరకు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను అమలు చేసామన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామని తెలిపారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పది సంవత్సరాలలో రేషన్ కార్డు మంజూరు చేయకపోవడంతో కొందరికీ రుణమాఫీ కలేదని, త్వరలోనే వారికి కూడా రుణమాఫీ చేస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యేతో విన్నవించగా తప్పకుండా దశలవారీగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముకడే ఉత్తం, పట్టణ అధ్యక్షులు జహీర్,మాజీ సర్పంచ్ లు కోరెంగా సుంకట్ రావ్, మెస్రం నాగ్నత్ ,రాథోడ్ రామచందర్,రాథోడ్ రోహిదాస్ ,పెందుర్ బాదు,అర్క సెడ్మ రావ్,పెం దుర్ రాము, పెందుర్ బండు,లింబరావ్ , శేష్ణరాయన్, మాడావి లచ్చు,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.




రుణమాఫీ కానీ రైతులందరికీ

## రుణమాఫీ చేయాలి

**- రైతు బంధు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి**

**- సిరికొండ లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు**

**సిరికొండ అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలి రైతుబంధు వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు ఆదివారం సిరికొండ మండల



కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద టిఆర్ఎస్ శ్రేణులు రైతు రుణమాఫీ రైతుబంధు వెంటనే రైతుల ఖాతాలోకి జమ చేయాలని ధర్నాలు రాస్తారోకోలు చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అనేక అమలు కాని పథకాలు ప్రవేశపెట్టి అ రైతులకు మోసపూరిత మాటలు చెప్పి మభ్యపెట్టి వారి ఉసురు తీసుకుంటున్నారని సిరికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచులు పెంటన్న,సూర్యకాంత్, విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి సూర్యకాంత్, పార్టీ మండల నాయకులు చందు, సునీల్, ప్రభాకర్, సంతోష్, లక్ష్మన్న . భీమ్ రావు, లతీఫ్, నరసయ్య, ప్రకాష్, రాములు, మూస సిరికొండ గ్రామ అధ్యక్షులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**- అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) కార్యక్రమాలు ప్రారంభం**

**నిర్మల్ అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**




పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో విద్యార్థులకు ఆన్లైన్‌లో వ్యాసరచన పోటీల నిర్వహణ జిల్లా ఎస్పి డా . జి. జానకి షర్మిల నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఒక పత్రిక ప్రకటన తెలిపారు. జిల్లా పరిధిలో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పత్రిక సోదరులు , ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పి తెలియజేశారు. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద "పోలీస్ అమరవీరులను" స్మరిస్తూ ఉదయం 8:30 నిమిషాలకు పోలీస్ అదికారులు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలియజేసారు.

ఇచ్చోడ మండల కేంద్రంలో

## రైతు భరోసా ఎగవేతపై నిరసన కార్యక్రమం

**ఇచ్చోడ అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బి. ఆర్. యస్ అధ్యక్షులు ఏనుగు కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టిన



మండల బి. ఆర్. యస్ పార్టీ శ్రేణులు శాసనసభ్యులు అనిల్ జాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనమేరకు మండల కేంద్రం లోపార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బిఆర్ఎస్ పార్టీ గతంలో, కరోనాకాలంలో కూడారైతులకు రైతుబంధు అందించిన ఘనత కెసిఆర్ ది ప్రస్తుతం మీరు ప్రభుత్వం మూసి ప్రక్షాళన కోసం 1,50,000 కోట్లు ఖర్చు చేస్తామంటున్నారు కానీ రైతులకు మాత్రం 7500 కోట్లు అందించలేదు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 21 అక్టోబర్ 2024

## ప్రభుత్వం సూచించిన విత్తనాలనే కొనాలి

**ఉట్నూర్,20అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో రైతులు ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలనే ఎంపికచేసుకోవాలని హైమండార్ఫ్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సీఈఓ ప్రజ్ఞాశీల్ అన్నారు.




ఈసందర్భంగా ఆదివారం ఉట్నూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే విత్తనాలను అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఏదైనా సమస్యలు ఉంటె నేరుగా తమకు సంప్రదించాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.

## కొమురం భీమ్ ఆశయాలను నెరవేరుస్తాం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి రమేష్**

**- ఘనంగా కొమురం భీమ్ కు నివాళులు**

**లక్షెట్టిపేట,అక్టోబర్20,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ కృషి చేస్తుందని, కొమురం భీమ్ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింంగిలి రమేష్ పేర్కొన్నారు. ఆదివారం అయన పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో గల కొమురం భీమ్



విగ్రహానికి ఆదివాసీలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్ తో కలిసి మాట్లాడుతూ.. జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆనాడు ఆదివాసీ బిడ్డల హక్కుల సాధనకు గెరిల్లా యుద్ధం తంత్రంతో నిజం సర్కార్ సైన్యాలను ఎదురించిన పోరాట యోధుడన్నారు. అయన స్ఫూర్తితో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఆదివాసీలకు పోడుభూములకు పెట్టాలిప్పించడానికి కృషి చేస్తుందన్నారు. గిరిజన బిడ్డల ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ల కాంతయ్య, సురేష్ నాయక్, రాజు, బొజ్జిరావు, చిత్రు పటేల్,తుదుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు గెడం బొజ్జీరావు. మండల నాయకులు మెస్రం చిత్రు, కుర్సెంగ కిష్టు, జుగునక సూరు, బద్ది ధర్మయ్య, కోవ అధర, సోయం రాము, మహిళలు ఆదివాసీలు పాల్గొన్నారు.

## మురుగు కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలి

**వాంకిడి అక్టోబర్ 20సూర్య మేజర్ న్యూస్.**

వాంకిడి మండల కేంద్రంలో నాలుగు వరుసల జాతీయ రహదారి



363 కి ఇరువైపులా ఉన్న సైడ్ డ్రైన్ పనులు పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుందని వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ అన్నారు. ఈ మేరకు ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ మేనేజర్ రంజన్ కుమార్‌కు సమస్యలు వివరించారు.మురుగు కాలువలో అసంపూర్తిగా వదిలేయడంతో మండలంలో మండల కేంద్రంలో పారిశుద్ధ్యం లోపిస్తుందని తెలిపారు. వెంటనే పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలని అన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

- సమస్యలపై పోరాటం తప్పదు
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- టీడబ్ల్యూజేఎఫ్ చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జర్నలిస్టులు

**జన్నారం,అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**

సమాజంలో బాధ్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం జాగృతమై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం జెన్నారంలోని పీఆర్ టీయూ భవన్ లో




జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు గడిచినా ఇంత వరకు పరిష్కారం కోసం




ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ దయాకర్,ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ గుడిగ రఘు,కోశాధికారి ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్,బిక్షపతి,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేశ్




తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రతి ఒక్కరూ ప్రజాసేవ చేయాలి

**- హైకోర్టు అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్**

**లక్షెట్టిపేట, సెప్టెంబర్20,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరు సామజిక బాధ్యతగా ప్రజాసేవ చేయాలని హైకోర్టు అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్ పేర్కొన్నారు. ఆదివారం ఆటో యూనియన్ లీగల్ అడ్వయిజర్‌గా ఎన్నికైన సందర్భంగా గురునానక్ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆటో యూనియన్ వారికీ ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. ఆటో డ్రైవర్లందరు తమ పిల్లలకు మంచి విద్యను అందించాలని సూచించారు. ఎలాంటి చెడు వ్యాసనాలకు బానిసలూ కావొద్దని, కుటుంబాన్ని ఓర్పుతో చక్కదిద్దు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు చాతరాజు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గోపిరాజు, కోశాధికారి లింగంపల్లి రమేష్ , ప్రధాన కార్యదర్శి మల్లారపు సత్తయ్య, కార్యదర్శి యెగ్గడి తిరుపతి, సాంస్కృతిక కార్యదర్శి ఎం డి హలీం, ఎండి కలీం, పేరుగౌని శంకరయ్య , అరిగెల చందు, బియ్యాల తిరుపతి, చింతం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

**- రైతు భరోసా ఎగొట్టడానికే కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు- మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**లక్షెట్టిపేట, అక్టోబర్20,సూర్య మేజర్ న్యూస్**

రైతులకు వెంటనే వానాకాలం పంటకు రైతు భరోసా ఇవ్వాలని, రైతు బంధు ఎగొట్టడానికే కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని



మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తమ బీఆర్ఎస్ సర్కార్ రైతులను ఆదుకోవాలని రైతుబందు కింద ఎకరానికి ఒక పంటకాలానికి ఐదు వేల చొప్పున పెట్టుబడి సాయం అందించామన్నారు. కానీ కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ సబ్ కమిటీల పేరుతో రైతుభరోసా పథకాన్ని ఎత్తేయ డానికి కుట్ర పన్నుతుందన్నారు. రైతులు అప్పులు తెచ్చి పంటలు వేసే పరిస్థితులు దాపు రించాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా రైతులకు ఇచ్చే వరకు రైతుల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చాతరాజు రాజన్న, గోల్కొండ సత్తయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం-కడెం బిఆర్ఎస్ నాయకులు


**కడెం,అక్టోబర్20, సూర్య మేజర్ న్యూస్ :**
రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసాను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నాయక్ ఆదేశానుసారం ఆదివారం రోజున కడెం మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ వద్ద గల ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కమ్మల స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేస్తూ, రైతు భరోసాను ముంచేసిందని అన్నారు. కేసీఆర్ చెప్పినట్లే రైతుబంధుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాం రాం చెప్పేశారని, రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తుందని అన్నారు. రైతు భరోసా విధివిధానాలకు, మొత్తం రైతుబంధును శాశ్వతంగా ఎత్తేసే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే ఏడాది వర్షాకాలం పంటకు రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టారని అన్నారు. అధికారంలోకి రావడానికి రైతన్నలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని



నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని మండి పడ్డారు. రైతన్నలకు రైతు భరోసా సహా ఇచ్చిన, ప్రతి ఒక్క హామీ అమలు చేసేదాకా ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కానూరి సతీష్, కుమ్మరి రంజిత్, పల్లె మల్లారెడ్డి, కసుల రాజేష్, కలకుంట్ల నరేష్, మాదాసు పెద్దోళ్ల నర్సయ్య, మాదాసు రాజేష్, పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల సాధనకై పోరాడుదాం


## - ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్- మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు



**ఇంద్రవెల్లి,20అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**
జల్,జంగల్ ,జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన కొమరం భీం జీవితం ఒక స్ఫూర్తిదాయకమని ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్,ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు.ఆదివారం మండలంలోని హీరాపూర్ గ్రామంలో కొమరం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకొమరం భీం మనుమడు సోనేరావ్ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పూర్క బాపూరావ్ భీం విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొమరం భీం ను స్ఫూర్తి తీసుకొని ఆదివాసి,గిరిజనుల హక్కుల కోసం ఉద్యమించలన్నారు.ఆయన ఆశయ సాధనకు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయి సెంటర్ జిల్లా మెడి మెస్రం దుర్గు ,తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నగేష్,మండల అధ్యక్షులు పూర్క చిత్రు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముకడే ఉత్తం, రాయి సెంటర్ సార్మెడిలు మెస్రం చిన్ను, తోడసం నాగోరావ్,మెస్రం నగనాథ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే

**నేరడిగొండ అక్టోబర్ సూర్య మేజర్ న్యూస్ :**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగరీత్యా పదవి విరమణ పొందడం సహజమేనని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రానికి చెందిన



పట్టేపు లింగన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆడే గజేందర్ హాజరయ్యారు.వారిని శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఉద్యోగి పదవి కాలం పూర్తి చేసి పదవి విరమణ పొందడం సహజమేనని అన్నారు.పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతంగా జిల్లా పోలీస్ శాఖలో ఎన్నో సేవలందించిన పట్టెపు లింగన్న సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా వర్షవాస్ ముగింపు కార్యక్రమం

**వాంకిడి అక్టోబర్ 20.సూర్య మేజర్ న్యూస్.**
వాంకిడి మండలంలోని ఖమన గ్రామంలో అషాఢ పౌర్ణిమ నుంచి అశ్విని పౌర్ణిమ వరకు నిర్వహించిన 10 వ వర్షవాస్ గ్రంథ పఠన ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ



సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు బుద్ధుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. డా. అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథాన్ని మూడు నెలల పాటు పఠించిన ఉపాసక్ చాప్లె చేతన్ శర్మ, ఉజ్వల దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కార్, బౌద్ధ సంఘం గ్రామ అధ్యక్షుడు జాడి శేఖర్, అతిథి నాయకులు సంతోష్, తుకారాం, వినేష్ ఉప్రె, విలాస్, విజేయ్, రాజేంద్ర ప్రసాద్, కిషన్, తిరుపతి, సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

## - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్ ప్రతినిది 20 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**
శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుదామని జిల్లా ఎస్పీ ప్రజలకు






పిలుపునిచ్చారు. రేపటి నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ అమరవీరుల స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నట్లుగా ఎస్పి ప్రకటించారు. ఈ పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని తొలిరోజైన రేపు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా రేపు ఉదయం 7 గంటలకు జిల్లా ఎఆర్ హెడ్ కోటర్స్ అసిఫాబాద్ కార్యాలయములోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద వివిధ సంఘటనల్లో నక్సలైట్ల చేతుల్లో అమరులైన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు శోక్ శస్త్ర పరేడ్ నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమములో గౌరవ జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత అధికారులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరయి అమరవీరులకు నివాళు లు అర్పించడం జరుగుతుందని,అనంతరం పోలీస్ కవాతు నిర్వహించబడుతుంది. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయి పోలీస్ అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.


# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**కాసిపేట, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప వద్ద ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై మాట్లాడుతూ...రైతులకు ఎకరానికి రూ. 15000లు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ప్రతీ రైతుకు రూ. 200000 ల రుణమాఫీ చేస్తారని చెప్పి,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తారని చెప్పి, కళ్యాణ లక్ష్మీ రూ. 100000 లతో పాటు తులం బంగారం ఇస్తారని చెప్పి,చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తారని చెప్పి,అమలు కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్నట్లు విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోల్లు రమణా రెడ్డి, నాయకులు పల్లె చంద్రయ్య, మంజుల రెడ్డి, కొండబత్తుల రామచందర్,అక్కిపెల్లి లక్ష్మీ, మోటూరి వేణు, జాడి రాంచందర్,బోయిని తిరుపతి, కరీం తదితరులు పాల్గొన్నారు.



# భైంసాలోని నరసింహ స్వామి ఆలయంలో చోరీ

**భైంసా టౌన్,అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని నరసింహ నగర్ నరసింహ స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి చోరికి పాల్పడ్డారు.ఆలయ అర్చకులు,స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం స్వామివారి మూడున్నర కిలోల వెండి మకరతోరణం,29 తులాల వెండి కిరీటం, ఆలయంలో గల హుండి డబ్బులు సైతం దొంగలించారని పేర్కొన్నారు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తును చేస్తున్నారు.



నేటి దినపత్రిక సూర్య



## ఘనంగా నూతనంగా ఎన్నికైన ఆదిలాబాద్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం

**ఆదిలాబాదు,20అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా ఎన్నికైన ఆదిలాబాద్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం ఆదివారం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివిధ గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరు కావడం జరిగింది. నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో మా ప్యానల్‌ను గెలిపించినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియడం జరిగింది. నూతన కమిటీ ఎల్లవేళలా మాల బిడ్డలందరికీ అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా తోడుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రతి గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని సభాముఖంగా తెలియజేశారు. ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణతో ఎస్సీలను విభజించి పాలించాలి అనే విధంగా పార్టీలు చూస్తున్నాయని ఈ రాష్ట్రంలో మాలలు అసలు లేనే లేరని వారిలో అపోహ ఉంది కావుననే వర్గీకరణకు పూనుకున్నారని తెలియజేశారు. కాబట్టి నవంబర్ 24వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాలల గర్జనను విజయవంతం చేయాలని, మన ఆదిలాబాద్ జిల్లా నుండి ఎక్కువ మొత్తంలో మాలలు అందరూ ఆ సమావేశానికి హాజరై మాలల సంఖ్య బలాన్ని చూపించి, మాలల సంఖ్య కనుగుణంగా మన ఫలాలను పొందాలని, మాలలకు అన్యాయం చేస్తే ఏ ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారికి తెలిసే విధంగా చేయాలని అందరిని కోరడం జరిగింది. ఎన్నిక కాబడ్డ జిల్లా కమిటీ ప్రతి మాల కుటుంబానికి ప్రతి గ్రామానికి అన్ని ఫలాలు అందే విధంగా చూడడం మా ప్రథమ కర్తవ్యం అని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ మాట్లాడుతూ మేము ఎల్లవేళలా అందుబాటులో ఉండి మన మాలలకు ఏ కష్టమొచ్చినా తోడుంటామని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. జిల్లా కోశాధికారి గంపల ప్రభాకర్ మాట్లాడుతూ పే బ్యాక్ టు సొసైటీ అనే అంబేద్కర్ ఆలోచన విధానం ప్రకారం ప్రతి ఉద్యోగి నెలకు 500 రూపాయలు సంఘానికి అందజేయాలని తద్వారా కష్టాల్లో ఉన్న వారికి సహాయపడాలని కోరారు.ఈ గ్రూపులో అనవసర మెసేజ్లు పెట్టకూడదని సూచించారు .జిల్లా భవనంలో ఒక కంప్యూటర్ ఏర్పాటు చేసి మాల బిడ్డలకు దరఖాస్తు చేసుకోవడానికి ఇక్కడ ఏర్పాటు చేయాలని అందర్నీ కోరారు. పేద పిల్లలకు అవసరమైన



పుస్తకాలు అందించడం లైబ్రరీ కూడా సంఘ భవనంలో అందుబాటులో ఉంచాలని కోవడం జరిగింది. జిల్లా కమిటీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి మాల బిడ్డలకు ఎలాంటి అవసరం ఉన్న వారికి తోడుండి వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏర సుధీర్, సంయుక్త కార్యదర్శి ముల్కల రాజేశ్వర్,గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న , వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న, అడ్ హాక్ కమిటీ చైర్మన్ సింగరి అశోక్ , మాజీ ఏఎంసీ చైర్మన్ మాజీ జిల్లా అధ్యక్షులు మెట్టు ప్రహ్లాద్, మాజీ జిల్లా అధ్యక్షులు సూరం భగవాండ్లు , మాజీ ప్రధాన కార్యదర్శి దాసరి బాబన్న , జిల్లా ఉపాధ్యక్షురాలు స్వరూపా రాణి ,డి లక్ష్మీ , మొట్టే కిరణ్ ,కొప్పుల దేవన్న , మైల లచ్చన్న , నల్ల రాజేశ్వర్ , ముచ్చ రఘు, పాశం రాఘవేంద్ర , రాళ్ల బండి శంకర్ , అయిత పొచ్చన్న , చిలుక పొచ్చన్న , నేతుల గంగన్న ,మల్లెల అశోక్, మలపతి జగదీష్, అర్జున్, తొగరి ప్రకాష్, వివిధ గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### రైతుభరోసాపై మాటతప్పిన

## కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భగ్గుమన్న రైతులు

**నేరడిగొండ, అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయదారులకు( రైతులకు) రైతుబంధు,పూర్తి రైతు రుణమాఫీ చేయకుండా రైతులకు హామీలు ఇచ్చి మొండిచేయి చూపిందని మండల మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు రాస్తారోకో నిర్వించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ



రాథోడ్ సజన్ మాట్లాడుతూ రైతులకు వానకాలం పంటకు రైతుభరోసా లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చావుకబారు మాటల ప్రకటనపై నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుబంధు (రైతుభరోసా) రెట్టింపు చేసి ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక రైతులకు మొండిచేయి చూపిందని అన్నారు. రైతులకు రైతు బందు వేయకుండా రైతు రుణమాఫీ చేయకుండా రైతులని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతుల తరుపున హెచ్చరిస్తు,రైతులకు రైతు భరోసా ఇవ్వకుంటే రైతులతో కలిసి మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జహిర్ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి మండల కన్వీనర్ శివ రెడ్డి మాజీ ప్యాక్స్ ఛైర్మెన్ నానక్ సింగ్ మాజీ ఎంపిటీసీ పండరీ ప్రతాప్ సింగ్ మాజీ సర్పంచ్లు నాయకులు కుంట కిరణ్ రెడ్డి సరిచంద్ సురేందర్ రాథోడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీ వాసులకు అండగా ఉంటా

### - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజెందర్

**బోథ్, అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని సాయి నగర్ కాలనీలో చట్ల ఉమేష్ పిలుపు మేరకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజెందర్ సాయి నగర్ కాలనీ చేరుకొని ముందుగా బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని దాని తరువాత కాలనీవాసులు వారి యొక్క సమస్యలని ఆడే గజెందర్ కి వివరించగ ఆ సమస్యలను విని త్వరలోనే ఆ సమస్యలన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి వైస్ చైర్మన్ వసంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ అబ్రర్ , బ్లాక్ ప్రెసిడెంట్ అల్లూరి ప్రఫుల్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజ్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి ,నాయకులు రహిమొద్దీన్, అబుద్, యూసుఫ్ , కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

**భైంసా టౌన్,అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని తమ బోధన పటిమ ద్వారా వారిలో జ్ఞానాన్ని అభివృద్ధి చేసి పోటీ ప్రపంచంలో తట్టుకునే విధంగా తయారు చేయడంలో ముందుండాలని,చదువుకు దూరంగా ఉన్న విద్యార్థులను ఆకర్షించి ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరేటట్లు ప్రోత్సహించాలని అప్పుడే మన వృత్తి ధర్మానికి అర్థం ఉంటుందని టీం భైంసా డివిజన్ కన్వీనర్ ధర్మాజీ చందనే పేర్కొన్నారు.ఆదివారం బుద్ధ విహార్ భైంసాలో ఏర్పాటుచేసిన సమావేశంలో నియోజకవర్గంలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని టీం ముధోల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది.నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణ్ జాడే నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ సమయపాలన,అంకుటిత దీక్ష కార్యా నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ముందుండాలని యువకులుగా గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలను బలోపేతం చేయడానికి కోసం కృషి చేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా మాల ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు శంకర్ చంద్రే మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ సంఘటితంగా ఉండాలని సమాజంలో వెనుకబడిన వర్గాల వారి కోసం నిరంతరం పాటుపడాలని చదువుకు ప్రాముఖ్యత ఇచ్చి వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి సిద్ధం చేయాలని అన్ని రకాలుగా తమ



సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ప్రముఖ న్యాయవాది శంకర్ గడపాలే మాట్లాడుతూ చదివే మనిషికి గుర్తింపు తెస్తుందని చదువు ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని కష్టపడితే తప్పక ఫలితము ఉంటుందని నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులను ఉద్దేశించి తెలియజేశారు.మాల ఐక్యవేదిక నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి విఠల్ కాంబ్లే మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విద్య అభ్యసించి తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని నిరంతరం కష్టపడాలని తెలియజేశారు.మాల ఐక్యవేదిక నియోజకవర్గం ఉపాధ్యక్షులు దేవిదాస్ హసిడే,లక్ష్మణ్ కట్టే రావు,రాజారాం దాసరి,టీం ప్రధాన కార్యదర్శి గుండె రావు పుండ్లిక్,గౌరవ అధ్యక్షులు సూర్యదాస్ మహాదే,2024 డిఎస్సి లో నియోజకవర్గము నుండి ఎంపికైన స్కూల్ అసిస్టెంట్లు,ఎస్ జి టి లను ఘనంగా సన్మానించారు.అలాగే మెడికల్ సీటు పొందిన అస్మిత పింగ్లే ను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో భీమ్రావు వాగ్మారే,ప్రసాద్ షహనే,విజయ్ పవార్,పోతన్న గుండె రావు,ధర్మరాజు దగ్డే,బాపురావు, నాగన్న చంద్రే,గౌతమ్ లోకండే,అనురత్ గర్కె,మనేదోల్ల సుభాష్,ఉత్తం పింగలే,గడ్డం భూమన్న,మాణిక్ దగ్డే, లక్ష్మణ్ కదం,భీమ్రావు పట్టే రావు,విజయ్ మారే రావు,తదితరులు పాల్గొన్నారు.

### వచాకలి పోసాని మృతి పై

## న్యాయ విచారణ జరపాలి

### -ఐలమ్మ రజక - ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సుంకెట పోశెట్టి

**నర్సాపూర్ (జి),అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ మండలం చాక్ పల్లి గ్రామంలో భూవివాదంతో కలత చెందిన ముస్కు చాకలి పోసాని(80) అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు మసుకు భూమన్న, దినేష్ తదితరులు తెలియపరచడం జరిగినది.ఈవిషయం పై ప్రభుత్వ అధికారులు స్పందించి మూసుకు పోసాని ని భూవివాదంలో బాధించి ఆమె మరణానికి కారకులెవరో తెలుసుకొని ఆమె కుటుంబానికి తగిన న్యాయం చేయాలని రజక ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి, సుంకెట పోశెట్టి కోరారు.లేని ఎడల పోసాని కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా యంత్రాంగాన్ని కలిసి న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు.వీరితో పాటుగా సురేష్, గంగాధర్,తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యలను విస్మరిస్తే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు

## - సిఐటియు నాయకులు



**మందమర్రి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

కార్మికుల సమస్యల పరిష్కారంపై గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వహిస్తే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు సాంబార్ వెంకటస్వామి, కార్యదర్శులు అల్లి రాజేందర్ లు స్పష్టం చేశారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి అధ్యక్షతన జరిగిన నిర్వహించిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ గెలిచిన సంఘంతో ఏరియా స్థాయిలో ప్రతినెల రెండవ మంగళవారం సమావేశాలు నిర్వహిస్తామని చెప్తున్న యాజమాన్యం ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించి పది నెలలు అవుతున్న చివరకు గుర్తింపు పత్రం ఇచ్చి నెల 10 రోజులు దాటిన ఒక సమావేశం సైతం నిర్వహించలేదని, కనీసం గెలిచిన సంఘం కూడా స్ట్రక్చర్ సమావేశాల కొరకు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు స్ట్రక్చర్ సమావేశాల వేదికగా యాజమాన్యంతో విధానపరమైన దీర్ఘ కాలిక అగ్రిమెంట్లు చేసుకోవాలని, లేదంటే కార్మికుల నుండి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హితవు పలికారు. ఏరియాలో వైద్య సేవలు మెరుగుపరిచి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో పీడియాట్రిషన్ ను నియమించాలని, గర్భిణీ స్త్రీలు స్కానింగ్ కొరకు ప్రతినెల మంచిర్యాలకు వెల్తున్నందున ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఏర్పాటుచేసి టెక్నీషియన్ను నియమించాలని, కేకే 1 డిస్పెన్సరీలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు పెంచి జ్వరాలకు రక్త పరీక్షలను నిర్వహించే విధంగా సిబ్బందిని నియమించాలని, ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాసిపేట గనులకు వెళ్లే రోడ్డు మార్గాల వెంబడి వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేసి కార్మికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. యాజమాన్యం బదిలీ వర్కర్లనే పేరుతో పని చేసే వారిని చూడకుండా షిఫ్ట్ లలో వేయడం నచ్చిన వారిని జనరల్ షిఫ్టులో, డిప్యూటేషన్లో ఉంచడం వల్ల మిగతా కార్మికులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని, ఇది సరైన విధానం కాదని, మండి పడ్డారు. గైర్హాజరీలను తగ్గించుకునేందుకు గని ఉన్నతాధికారులు వారిని గుర్తించి పూర్తిస్థాయి కౌన్సెలింగ్ నిర్వహించి డ్యూటీలకు వచ్చే విధంగా చూడాలని, గనుల పైన మస్టర్లు పడి తిరిగే నాయకులతో ముందుగా పని చేయించాలని సూచించారు. చలి కాలం ప్రారంభం కావడంతో కార్మికులకు గరం కోట్లు ఇవ్వాలని అన్నారు. యాక్టింగ్ ప్రమోషన్లు సెప్టెంబర్లో ఇవ్వాల్సి ఉండంగా ఆలస్యం అవుతున్నాయని దీనివల్ల ప్రమోషన్ పొందే వారు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్లరికల్ సిబ్బందికి కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, యూనిఫామ్ స్టిచ్చింగ్ రెట్లు ప్రస్తుత ధరల కనుగుణంగా పెంచి, కార్మికులందరికీ వాషింగ్ అలవెన్స్ ఇవ్వాలని, ఏరియా ఆసుపత్రి నుండి కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేసే సందర్భంలో ఆన్లైన్ విధానంతో రిఫరల్ చేయాలని, సహజ మరణాలకు గురవుతున్న గని కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి జరిగేలా ఒక ప్రత్యేక పాలసీని రూపొందించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘంతో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, ధనిశెట్టి సురేష్, లింగాల రమేష్ నాగరాజు, మనోజ్, అభిలాష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధువు ఎగనామం పెట్టిన కాంగ్రెస్ పార్టీ

### - రైతులను ఆదుకున్న ఘనత కెసిఆర్ దే
### - రైతులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ ఉంటుంది
### - మాజీ జడ్పీటీసీ సభ్యురాలు డా, సంధ్యారాణి

**బోథ్,అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ ఆదేశానుసారం రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బోథ్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద పార్టీ నాయకులతో కలిసి మాజీ జడ్పీటీసీ సభ్యురాలు డా, సంధ్యారాణి నిరసన తెలియజేయడం జరిగింది .ఈ



సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులూ బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోలంకి రుక్మన్ సింగ్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి రాష్ట్ర రైతాంగంతో పాటు యావత్ తెలంగాణ ప్రజలని మోసంచేసిందని ఎకరానికి 15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి పూర్తిగా ఎగ్గొట్టిందని అన్నారు.రైతులని గుండెల్లో పెట్టుకొని చూసుకున్న ఏకైక పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమం కోసం రైతు బంధు రైతు భీమా నిరంతర విద్యుత్ మిషన్ భగీరథ సాగునీరు వనరుల పరిరక్షణ వంటి అభివృద్ధి సంక్షేమాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల కొనసాగింపు విస్మరించిందని అన్నారు.రైతులకు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎట్టి పరిస్థితిలో రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వలసిందే అని సంపూర్ణ రుణమాఫీ చేయాల్సిందే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు డా, సంధ్యారాణి మండల శాఖ సీనియర్ తహీర్ బిన్ సలాం,మాజీ సర్పంచులు సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,రమణ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు,బోథ్ పట్టణ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, చిలుకూరి నరేందర్సత్యనారాయణ, సోమన్న, రాజేందర్,చిన్నయ్య, సుధీర్ రెడ్డి, వినయ్ మరియు నాయకులూ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు



**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని ఆదివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ద ́ ం ఎ ́ త ́ ు ల ు దర్శించుకున్నారు.ముందుగా వీరికి ఆలయ వైదిక బృందం, దేవస్థానం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక అక్షరాభ్యాసం మండపంలో కుంకుమార్చన పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు అమ్మవారికి హారతి, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వాదించారు.

## శ్రీ గోపాలకృష్ణ విద్యా మందిర్ 1998 - 99 పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రుల ఆధ్వర్యంలో అన్నదానం

**ఆదిలాబాదు,20అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ గోపాలకృష్ణ విద్యా మందిర్ 1998 - 99 పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు అందరూ కలిసి శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ వద్ద ఆదిలాబాద్ రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చిన రోగులకు



అదేవిధంగా వారితో పాటు వచ్చిన వారికి భోజనాన్ని ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిరుపేద వారికి స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తాము అని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంజీష్, హరీష్, సునీల్ ,సంతోష్ గౌడ్ ,ఓం ప్రకాష్ శ్యామ్ ,దాసు, జగదీష్ ,శ్రీనివాస్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## నూతన వీసీని కలిసిన ఓయు విద్యార్థి జేపీసీ నేతలు

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

బాసర అర్జీయూకేటి ఇన్ ఛార్జ్ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ గోవర్ధన్ ను ఆదివారం ఓయూ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.బాసర అర్జీయూకేటి సంపూర్ణ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఓయు విద్యార్థి జేఏసీ నేతలు సూర్నగంటి రంజిత్ కుమార్, ప్రవీణ్ రావు, నరహరి గౌడ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు హెూటల్స్, స్వీట్ హౌస్ ల పై దాడులు

**ఆదిలాబాదు,20అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,పి.స్వాతి, శ్రీషిక లతో కూడిన బృందం ఆదిలాబాద్ పట్టణంలోని ఆదివారం లక్ష్మీనరసింహస్వామి ఫ్యామిలీ రెస్టారెంట్ ఢిల్లీవాలా స్వీట్ హౌస్ వెంకటేశ్వర స్వీట్ హౌస్ , లోటస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఫ్యామిలీ రెస్టారెంట్ నందు రిఫ్రిజిరేటర్లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ కవర్లలో 30 కిలోల 15 వేల రూపాయల విలువ కలిగిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను నిలువ చేసి, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ , చేపలు లేబుల్ తదితర వివరములు లేకుండా ఉన్నటువంటి పన్నీరు మసాలాలు ఫంగస్ బూజు పట్టిన కూరగాయలను గుర్తించడంతో హెూటల్ యాజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలవకూడదని మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేయడం జరిగింది. లోటస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ నందు నాలుగు వేల విలువగల రిఫ్రిజిరేటర్లో దీర్ఘకాలం నిల్వ ఉంచిన వాసన




పట్టిన మాంసపు ఉత్పత్తులు, 30 కిలోల గ్రేవీ ఎక్స్పైర్ వనస్పతి బూజు పట్టిన కూరగాయలను ధ్వంసం చేయడం జరిగింది, తర్వాత ఆహార పదార్థాలు తయారు ,నిల్వ చేసే కిచెన్ సరేనటువంటి వెలుతురు లేకుండా పూర్తిగా అపరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేస్తూ వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హెూటల్ యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో మండిపడి పలు ఎఫ్ఎస్-ఎస్ఏ కి సంబంధించిన నోటీసులు జారీ చేయడం తో పాటు పలు అనుమానాస్పద శాంపుల్స్ ని సేకరించడం జరిగింది. వినాయక చౌక్ నందుగల ఢిల్లీ వాలా స్వీట్ హౌస్ , శ్రీ వెంకటేశ్వర స్వీట్ హౌస్ నందు కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను అపరిశుభ్ర వాతావరణం చూసి అధికారులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ స్వీట్ హౌస్ యాజమాన్యంపై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ ఐన వి.జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలు నోటీసులు జారీ చేసి అనుమానిత సేకరించి ల్యాబ్కి తరలించడం జరిగింది. అధిక మోతాదులో క్యాన్సర్ కారకాలైన కృత్రిమ రంగులను ఉపయోగించి తయారు చేస్తున్నటువంటి స్వీట్స్ను అనేక సార్లు మరిగించిన నూనెను, పురుగులు పట్టి దుర్వాసనతో ఉన్న పప్పులను, సమోసాలకు ఆలు కుర్మాలను అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు , ఆహారం అమ్మేవారు ఎంతటి వారైనా సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.